క్లుప్తంగా

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

చీమకుర్తి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ అన్నారు. సోమవారం పేర్నమిట్ట జిల్లాపరిషత్ హైస్కూలులో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. పోటీలలో ప్రతిభ చాటిన 15 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, హెచ్ఎం, పీడీలు పాల్గొన్నారు.

చీమకుర్తి విద్యార్థినికి మెడికల్ సీటు



బత్తుల నిత్యశ్రీ

చీమకుర్తి: చీమకుర్తి అంబేద్కర్‌నగర్‌కు చెందిన బత్తుల నిత్యశ్రీ నీట్‌లో 519వ ర్యాంక్ సాధించి కర్నూల్ జిల్లా విశ్వభారతి మెడికల్ కాలేజీలో సీటు పొందినట్లు తల్లిదండ్రులు బత్తుల రవికుమార్, గౌరీశంకరి తెలిపారు. నిత్యశ్రీని స్థానిక డాక్టర్ బీ జవహర్, తదితరులు అభినందించారు.

నేషనల్ సెమినార్‌లో ఏకేయూ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఏకేయూ వీసీ మూర్తి

ఒంగోలు: కేరళ రాష్ట్రంలోని కొచ్చి సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్శిటీలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సెమినార్‌లో పాల్గొన్న ఆంధ్రకేసరి యూనివర్శిటీ కళాశాల ఎమ్మెస్సీ ఆక్వా కల్చర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రతిభ చూపారు. సదస్సు ముగిసిన అనంతరం సోమవారం విద్యార్థులు యూనివర్శిటీకి వచ్చి ఆక్వాకల్చర్ డిపార్టుమెంటు సహాయ ఆచార్యులు డాక్టర్ బి.సురేష్, డాక్టర్ అశ్వర్థ్ నారాయణ ఆధ్వర్యంలో ఏకేయూ ఉపకులపతి ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి, ఆంధ్రకేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్, ఆక్వాకల్చర్ డిపార్టుమెంటు హెచ్ఓడీ ప్రొఫెసర్ బి.హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్, తదితరులను మర్యాదపూర్వకంగా కలుసుకుని సదస్సు వివరాలు వెల్లడించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు, వారికి నాయకత్వం వహించిన ఆక్వాకల్చర్ డిపార్టుమెంటు సహాయ ఆచార్యులు డాక్టర్ బి.సురేష్, అశ్వర్థ్ నారాయణ తదితరులను పలువురు అభినందించారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసపత్రాలను వీసీ, రిజిస్ట్రార్ చేతుల మీదుగా అందజేశారు. సీడీసీ డీన్ ప్రొఫెసర్ జి.సోమశేఖర, ఏకేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీవరప్రసాద్, ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండేహర్షప్రీతం దేవ్‌కుమార్ తదితరులు విద్యార్థులను, ఏకేయూ ఆక్వాకల్చర్ డిపార్టుమెంటు అధ్యాపకులు డాక్టర్ సురేష్, డాక్టర్ అశ్వర్థ్ నారాయణలను అభినందించారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

- సంతనూతలపాడు మండలం మట్టిపాడు రెవెన్యూలో 60 ఎకరాల ఆక్రమణ
- ఒంగోలులో కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- కలెక్టర్ ఆదేశాల మేరకు బైండోవర్ చేయాలని పోలీసులకు తహసీల్దార్ సూచన

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం మట్టిపాడు రెవెన్యూలో సర్వే నంబర్ 13లో 61.15 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని ఆ గ్రామస్తుడు మద్దినేని రామారావు సోమవారం ఒంగోలులో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. గతంలో రెండుసార్లు అర్జీ ఇచ్చినా స్థానిక తహసీల్దార్లు మొక్కుబడిగా బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారని ఫిర్యాదుదారుడు ఆరోపించారు. దానిపై గతంలో హైకోర్టులో వేసిన కేసు పెండింగ్‌లో ఉండగానే.. ఇప్పుడు దాదాపు 40 ఎకరాల భూమిని తూర్పునాయుడుపాలెం, మల్లవరప్పాడు గ్రామాలకు చెందిన కొంతమంది ఆక్రమించుకుని పొగనారుమడులు సేద్యం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రామారావు గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. ఆ భూమిలో 'ఇది



కబ్జాదారులు చదును చేసిన ప్రభుత్వ భూమి

ప్రభుత్వ భూమి, దీనిని ఎవరూ ఆక్రమించొద్దు' అని హెచ్చరిక బోర్డు ఉంచినా ఆక్రమణదారులు పట్టించుకోకుండా భూమిని కబ్జా చేసి సాగుచేసుకుంటున్నారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ వీ ఆదిలక్ష్మి తక్షణమే స్పందించి ఎస్సై దేవకుమార్‌ను,



ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

స్థానిక వీఆర్ఓను పంపించి భూమిని ఆక్రమించుకున్న వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. భూమిని ఆక్రమించుకున్న వారి పూర్తి వివరాలను వీఆర్ఓ ద్వారా సేకరించి భూమిని ఆక్రమించుకున్న వారిని బైండోవర్ చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

వైభవంగా వినాయకుని గ్రామోత్సవం



రెడ్డిపాలెంలో వినాయక గ్రామోత్సవం



పూజలు చేస్తున్న దాతలు, ప్రజలు

కొత్తపట్నం: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా కొత్తపట్నంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి గ్రామోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. 24 రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఆదివారం అర్ధరాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. కొన్ని అనివార్య కారణాల వలన ఎక్కువ రోజులు విగ్రహాన్ని ఉంచాల్సి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. వినాయకుడిని పూలమాలలతో అలంకరించి విద్యుత్ లైట్ల మధ్య ఉంచి అట్టహాసంగా ఊరేగించారు. వినాయక విగ్రహ దాతలు పురిణి శ్రీనివాసరెడ్డి, పురిణి కౌశల్య ఇంటి దగ్గరి నుంచి వినాయక విగ్రహం వద్దకు ఊరేగింపుగా కుంభం తీసుకొచ్చారు. వినాయక విగ్రహం ముందు కుంభం పోసి పూజలు చేశారు. తంబి వెంకటేశ్వర్లు, తంబి కాంతారావు, కోడూరి బండి శ్రీను, తంబి వెంకటేష్, పురిణి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు టెంకాయలు కొట్టారు. అనంతరం భారీగా మందు చెట్లు పేల్చారు. పాటకచేరి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్యాన్స్‌బేబీ డ్యాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డీజే సౌండ్‌తో పాటకచేరి దద్దరిల్లింది. నాంచారమ్మ ఆలయం నుంచి ఈతముక్కల బజారు, బీచ్ బజార్, శివాలయం వీధి, ఓరిగంటి రెడ్డిపాలెం, సంగంభావి సెంటర్ మీదుగా గ్రామోత్సవం సాగింది. వినాయక విగ్రహం ముందు ప్రజలు పూజలు చేశారు.

సత్రానికి వెళ్లే దారిని ఆక్రమిస్తున్నారంటూ ఫిర్యాదు

మద్దిపాడు: మండలంలో ప్రసిద్ధిగాంచిన మల్లవరం వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న ఆర్యవైశ్య సత్రానికి వెళ్లే దారిని సూదనగుంట నరసింహారావు అనే వ్యక్తి ఆక్రమిస్తున్నాడని సత్రం ప్రతినిధులు స్థానిక తహసీల్దార్ సుజన్ కుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. మండల గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేసిన అనంతరం ఒంగోలు వెళ్లి కలెక్టర్ గ్రీవెన్స్‌లో కూడా జేసీ గోపాలకృష్ణకు ఫిర్యాదు చేశారు. జేసీ వెంటనే మండల తహసీల్దార్‌కు ఫోన్ చేసి అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకుని పనులు నిలుపుదల చేయించాలని, నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో తహసీల్దార్ సాయంత్రం 4 గంటల సమయంలో మల్లవరం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్థలాన్ని పరిశీలించారు. వివాదాస్పద స్థలం గురించి వాస్తవ పరిస్థితులపై జేసీకి నివేదిక అందించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. పంచాయతీ అప్రూవల్ లేకుండా, కన్వర్షన్ చేయించ



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆర్యవైశ్య సత్రం ప్రతినిధులు

కుండా అక్రమంగా కట్టడాలు కడుతుంటే సదరు గ్రామ కార్యదర్శి ఏం చేస్తున్నారని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సదరు ఆక్రమణదారుడికి పట్టాభూమి ఎంతో నిగ్గుతేల్చాల్సిన సర్వే డిపార్ట్‌మెంట్ నెల రోజుల క్రితం ఆ స్థలాన్ని జిల్లా సర్వేయర్‌తో కొలతలు వేయించినా ఇంత వరకూ ఆ నివేదిక బయటకు రాకుండా ఏ అధికారులు అడ్డుప




వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సుజన్‌కుమార్, రెవెన్యూ శాఖ సిబ్బంది

డుతున్నారంటూ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి ప్రశ్నించారు. సదరు ఆక్రమణదారునికి ఆన్‌లైన్‌లో ఎంత మేర భూమి ఎక్కిందో పరిశీలించాలని, అతని పేరున ఉన్న స్థలం, గతంలో ఆ భూమి స్వభావం గుర్తించాలని, మిగిలిన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

శివయ్యకు మాసశివరాత్రి పూజలు

ఒంగోలు మెట్రో: భాద్రపద మాసం చతుర్దశి సోమవారం మాస శివరాత్రి సందర్భంగా నగరంలోని ప్రముఖ శైవక్షేత్రాలలో శివునికి ప్రదోషకాలంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. స్థానిక లాయరుపేట షిరిడీ సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న మరకత శివలింగానికి, కేశవస్వామిపేటలోని కాశీవిశ్వనాథుని దేవాలయంలో, రంగారాయుడు చెరువు దగ్గర అరుణాచలేశ్వర స్వామికి, అంజయ్య రోడ్డులోని సాయిశివ పంచముఖ క్షేత్రంలో, కొత్తపట్నం బస్టాండ్ శివాలయంలో, మంగమూరు రోడ్డు అయ్యప్పనగర్ లో హరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో ఉపాలయంగా ఉన్న కాశీవిశ్వనాథునికి, బాలాజీరావు పేటలోని దుర్గా మల్లేశ్వరస్వామికి, గాంధీనగర్లో రామలింగేశ్వరస్వామికి, సంతపేట షిరిడీ సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న కాశీవిశ్వనాథునికి, సమతానగర్లోని సాగర్ కాలువ దగ్గర దుర్గామల్లేశ్వరస్వామి మూలవిరాట్లకు ఆలయ అర్చకులు ప్రదోషకాలం



ప్రత్యేక అలంకరణలో మరకత శివలింగం

లో అభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి శివునికి ప్రీతికరమైన బిల్వ దళాలతో శివ అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. కర్పూర హారతులతో భక్తులకు స్వామివారి దివ్యదర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మున్సిపల్ సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపల్ సమావేశంలో పలు తీర్మానాలకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సోమవారం నిర్వహించిన ఈ సమావేశానికి చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. కమిషనర్ వై.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ సోమా శేషాద్రి మాట్లాడుతూ సీ బిల్లుల పేరుతో బదిలీపై వెళ్లిన కమిషనర్ రూ.22 లక్షలను పాలకవర్గం ఆమోదం లేకుండానే డ్రా చేసినట్లు ఆరోపించారు. ఇకనుంచైనా పాలకవర్గానికి తెలియకుండా అభివృద్ధి పనుల బిల్లులను అధికారులు డ్రా చేయరాదన్నారు. పట్టణంలో రూ.5 లక్షలతో వీధిలైట్లు, కుక్కల బెడదను తగ్గించేందుకు, కుక్కలకు ఆపరే



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ శేషాద్రి

షన్లు చేయించేందుకు, శానిటేషన్, కాలువల్లో పూడికతీత వంటి పలు పనులకు పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన కొత్తపట్నం ఎంపీడీవో

కొత్తపట్నం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పారా శ్రీకృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పొదిలి మండలం నుంచి వచ్చిన ఆయన.. విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 1999 బ్యాచ్‌లో ఈఓఆర్డీగా కనిగిరి మండలానికి నియమితులై 2015లో ఎంపీడీవోగా తాను పదోన్నతి పొందినట్లు చెప్పారు. తర్లుపాడు, పొదిలి, ముప్పాళ్ల మండలాల్లో పనిచేసి కొత్తపట్నం రావడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేస్తామన్నారు. అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల సిబ్బంది సహాయసహకారాలతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాన



ఎంపీడీవో శ్రీకృష్ణను సత్కరిస్తున్న దృశ్యం

న్నారు. మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు.

న్యూరో విభాగం అధిపతి శేషాద్రికి సన్మానం



డాక్టర్ శేషాద్రిశేఖర్‌ను సత్కరిస్తున్న వైద్య కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు

ఒంగోలు టౌన్: స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో న్యూరో విభాగం అధిపతిగా పనిచేస్తున్న న్యూరోసర్జన్ శేషాద్రిశేఖర్ ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ న్యూరో సర్జన్‌గా ఎంతో మందికి శేషాద్రిశేఖర్ ప్రాణం పోశారని కొనియాడారు. ఆయనకు ఉన్న వృత్తి పట్ల నిబద్ధత, నిజాయితీ కలిగిన వ్యక్తిత్వం ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, న్యూరో సర్జన్లు డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ వలిబాబు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరావు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సాధనకు అందరూ భాగస్వాములు కావాలి

ఒంగోలు: స్వర్ణాంధ్ర సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సమగ్రశిక్ష ఏఎస్ఓ ఎం.రమేష్ సూచించారు. సోమవారం స్థానిక డీఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ స్థాయిలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర 2047 పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, డిబేట్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఎస్ఏ ఏఎంఓ రమేష్ మాట్లాడుతూ అన్ని రంగాలలో తగిన మౌలిక సదుపాయాలు, వనరులు సమకూర్చుకుంటే స్వర్ణాంధ్ర 2047 సాధ్యపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్‌గా వ్యవహరించిన టి.రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దేశ అభి



విజేతలకు బహుమతులిస్తున్న ఏఎస్ఓ రమేష్

వృద్ధికి దోహదం కావాలని, నవ్యాంధ్ర సాధనకు విద్యార్థి దశ నుంచి మంచి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. జ్యూరీ మెంబర్లుగా కే రాము, పీవీ రమణయ్య, ఎం.నాగేశ్వరరావు వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

బాధ్యతలు చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణ అధికారి

ఒంగోలు మెట్రో: స్థానిక శ్రీప్రసన్నచెన్నకేశవ స్వామి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థాన కార్యనిర్వహణ అధికారిగా ఆర్.శివశంకర్ సోమవారం దేవస్థానంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు శంకరమంచి రామకృష్ణ, ప్రసన్నచెన్నకేశవ స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు నాగార్జునదేవ్, శ్రీధర్, తదితరులు శివశంకర్‌ను కలిసి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు ఇచ్చి వేద ఆశీర్వచనం అందించారు. జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలోని శ్రీ పోలేరమ్మ దేవస్థాన కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో



శివశంకర్‌తో దేవస్థానాల ప్రధాన అర్చకులు

భాగంగా ఒంగోలుకు శివశంకర్ వచ్చారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అధ్వానంగా ఆర్అండ్‌బీ రోడ్లు



సగానికిపైగా ఛిద్రమైన రోడ్డు



మార్జిన్‌లో గుంతలు పడిన రోడ్డు



మట్టిరోడ్డును తలపిస్తున్న మోటుమాల ఆర్అండ్‌బీ రహదారి

- గోతులతో ప్రమాదకరంగా మారిన ప్రయాణాలు
- బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్న ప్రజలు
- పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు

కొత్తపట్నం: మండలంలోని ఆర్అండ్‌బీ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. వాటిపై ప్రయాణం చేయాలంటేనే ప్రజలు నరకం చూస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకుండా.. కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ప్రతిరోజూ ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గోతులమయంగా మారాయి. వర్షం కురిసినప్పుడల్లా ఆ గోతుల్లో నీరు చేరి ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా మార్జిన్లు కూడా లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో కొప్పోలు నుంచి గుండమాల, కొత్తపట్నం నుంచి గుండమాల, సూరారెడ్డిపాలెం నుంచి కొత్తపట్నం వరకు ఆర్అండ్‌బీ రోడ్లన్నీ ఇదే విధంగా ఉన్నాయి. రాత్రులు ప్రయాణం మరీ కష్టంగా మారింది. ప్రతిరోజూ ఆటోలు, ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, కారులు, బైకులు, ఇతర వాహనాలు రాకపోకలు సాగించే రోడ్ల గురించి పట్టించుకోకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. పైగా, రోడ్లకు ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. మండలం నుంచి ప్రతిరోజూ ఒంగోలు నగరానికి పది వేల మంది వరకూ రాకపోకలు సాగిస్తుంటారు. కానీ, రోడ్లన్నీ అధ్వానంగా ఉండటంతో వారంతా అవస్థపడుతున్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి మండలంలో పాడైపోయిన రోడ్లను వెంటనే బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

మృతదేహంతో పోలీస్‌స్టేషన్ ముట్టడి



పోలీస్‌స్టేషన్‌ను ముట్టడిస్తున్న మృతుడి బంధువులు



పోలీస్‌స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించిన అడవిరాజుపాలెం గ్రామస్తులు

- ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేయలేదని ఆగ్రహం
- ట్రాక్టర్ యాజమాని, డ్రైవర్లను అరెస్ట్ చేయాలని డిమాండ్
- పోలీస్‌స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించిన మృతుడి బంధువులు, గ్రామస్తులు

గుడ్లూరు (కందుకూరు రూరల్): ఆటోను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఆదివారం రాత్రి జి.అశోక్ చక్రవర్తి అనే 12 ఏళ్ల బాలుడి కాలు తెగిపడి ఒంగోలులో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. గుడ్లూరు మండలంలోని గుడ్లూరు–అడవిరాజుపాలెం గ్రామాల మధ్య జరిగిన ఈ ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో, ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కానీ, సోమవారం సాయంత్రం వరకు కేసు నమోదు చేయలేదు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ యాజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేయలేదని సోమవారం సాయంత్రం మృతదేహంతో బంధువులు, గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించారు. పోలీస్‌స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి డ్రైవర్‌పై కేసు నమోదు చేయాలని, పోలీసుల నిర్లక్ష్య వైఖరి నశించాలని, మృతునికి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. మృతుని బంధువులతో పాటు, సుమారు 400 మంది అడవిరాజుపాలెం గ్రామస్తులు రోడ్డుపై కూర్చున్నారు. కావలి – కందుకూరుకు వాహనాలు నిలిచిపోయాయి. మృతదేహాన్ని పోలీస్ స్టేషన్ ముందు తీయాలని పోలీసులు ఆగ్రహించడంతో పోలీసులు, బాధితుల మధ్య కొంత ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రమాదంలో మృతుడి తల్లిదండ్రులు, డ్రైవర్‌కు గాయాలై చికిత్స పొందు



గుడ్లూరు పోలీస్ స్టేషన్ ముందు మృతదేహం

తున్నారు. పోలీసులు కేసును నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్నారని, తాము ఎస్సీలమనే కారణంతో కేసును పక్కదారిపట్టిస్తున్నారని ఎస్సీకాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని పోలీసులకు తేల్చిచెప్పారు. ట్రాక్టర్ డ్రైవర్ కొండారెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. సీఐ మంగారావు, ఎస్సై వెంకట్రావు బాధితులతో చర్చలు జరిపారు.